# ఏజెన్సీలో బంద్ సంపూర్ణం



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** గిరిజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్ మండలంలో సంపూర్ణంగా జరిగింది .గిరిజన సంఘాల నాయకులు మండల కేంద్రం నుండి మేడేపల్లి గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.రాష్ట్ర స్పీకర్ అయన్న పాత్రుడు గిరిజన చట్టాలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళ వారం బంద్ నిర్వహించడంతో ప్రభుత్వ ప్రవేట్ సంస్థలు మూతపడ్డాయి. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు కరపత్రాలు సమర్పించి రెండు రోజుల బంద్ పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కారం దారయ్య,ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దర్ముల రమేష్, మడివి దుర్గారావు, పైదా రమేష్, బంధం ప్రసాద్,తెల్లం వినోద్ తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక

18వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,12 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు


# 11 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ






**ఏలూరు,మేజర్‌న్యూస్:** తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి 11 మంది అభ్యర్థుల నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరించారు.మరో 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని నిర్ధారించారు. మంగళవారం ఏలూరు కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పరిశీలనచేశారు.పరిశీలనకార్యక్రమంలో ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత పాల్గొని నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఇండి పెండెంట్లుగా నామినేషన్లు ధరఖాస్తు చేసిన రాయుడు శ్రీనివాసు, శెట్టిబత్తుల రాజాబాబు ,భావన ధాన్యలక్ష్మి, కొండపల్లి శ్రీనివాసు, మహ్మద్ ఆలీ జామ్ షీద్,డికెవి ప్రకాష్, కొరుసు రాజకీర్తి, మెర్ల శ్రీవాణి, జీవదేవ దయాకర్ ఖండవల్లి, నేషనల్ నవక్రాంతి పార్టీకి చెందిన పాదముత్యం ప్రతాప్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా భీమ్‌రావ్ అంబేద్కర్ పార్టీకి చెందిన నీతిపూడి రామకృష్ణ, నామినేషన్ పత్రాలు సక్రమంగా లేవని తిరస్కరించారు.కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.




## జీలుగుమిల్లిలో

# మన్యం బంద్ విజయవంతం

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** వామపక్ష పార్టీలు ప్రజాసంఘాలు ఆదివాసి సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మొదటి రోజు జీలుగుమిల్లి మండల కేంద్రం వివిధ గ్రామాలలో మన్యం బంద్ సంపూర్ణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీలుగుమిల్లి మండల కేంద్రంలో వ్యాపారసముదాయాలు,ప్రభుత్వ కార్యాల యాలు ,విద్యాసంస్థలు , వివిధ చిన్న చిన్న వ్యాపార వర్గాలు బంద్‌కు స్వచ్ఛందంగా సహకరించారు. మూడు రోడ్ల కూడలిలో ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడిన వ్యాఖ్యానాలకు నిరసనగా ఆందోళన నిర్వహించారు. వామపక్ష పార్టీల ప్రజా సంఘాలు అయినా ఆదివాసి గిరిజన సంఘం,అఖిలభారత ఆదివాసి వేదిక,( ఏఐటి ఎఫ్).అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు,) ప్రగతిశీల యువజన


- తరువాయి 2లో..


# 13 వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు

## - ఎమ్మెల్సీ ఎన్నికలకు 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఎమ్మెల్సీ ఎన్నికలకు 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమం. ఈనెల 13 వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉందని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి తెలిపారు. 1. పేరాబత్తుల రాజశేఖరం (తెలుగుదేశం), 2.కాట్రు నాగబాబు(తెలుగు నవగర్జన),3.షేక్ హుస్సేన్(రిఫార్మ్ పార్టీ ఆఫి ఇండియా), 4.కట్టా వేణుగోపాలకృష్ణ (స్వతంత్ర అభ్యర్థి),5.డా.కవల నాగేశ్వర రావు(స్వతంత్రఅభ్యర్థి),6.కాండ్రేగుల నరసింహం(స్వతంత్ర అభ్యర్థి), 7.కాళ్లూరి కృష్ణమోహన్(స్వతంత్ర అభ్యర్థి),8.కుక్కల గోవిందరాజు(స్వతంత్ర అభ్యర్థి), 9.కునుకు హేమాకుమారి(స్వతంత్ర అభ్యర్థి), 10.కైలా లావణ్య(స్వతంత్ర అభ్యర్థి)11.గద్దే విజయలక్ష్మి రాజపూడి (స్వతంత్ర అభ్యర్థి), 12.గౌతం కొల్లు (స్వతంత్ర అభ్యర్థి),13.చక్రపాణి కోండ్రు(స్వతంత్ర


- తరువాయి 2లో..





# ప్రశాంతంగా పశ్చిమ ఏజెన్సీ బంద్

## - స్వచ్ఛందంగా దుకాణాలు మూసిన వ్యాపారస్తులు





**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఎస్టీలపై గిరిజన చట్టాలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం చేపట్టిన ఏజెన్సీ మన్యం బంద్ ప్రశాంతంగా జరిగింది. ఆదివాసి నాయకులు వామపక్షాలనాయకులు ఉదయమే రోడ్లపైకి వచ్చితమ నిరసనను తెలియజేశారు. వ్యాపారస్తులుదుకాణాలను స్వచ్ఛందంగా మూసి వేశారు.ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాలను మూయించి వేశారు. అనంతరం స్థానిక బస్టాండ్ ఎదురుగా రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఎం, ఆదివాసి సంఘాల నాయకులు తెల్లం రామకృష్ణ, కారం రాఘవ, ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ నాయకులు తగరం బాబురావులు మాట్లాడుతూ టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం అడ్డుగా ఉందని ఈ చట్టాన్ని సవరణచేసి


- తరువాయి 2లో..


# వేల్పూరు కృష్ణానందం పౌల్ట్రీ నమూనాల పరీక్షలో ఏవియన్ ఇన్ఫ్లుఎంజా..

## - ఇన్ఫెక్షన్ జోన్‌లోని కోళ్ల ఫారాలను మూడు నెలల పాటు మూసివేతకు ఆదేశాలు
## - చనిపోయిన కోళ్ల తొలగింపునకు 20 రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు ఏర్పాటు

**భీమవరం,మేజర్‌న్యూస్:** వేల్పూరు గ్రామంలోని కృష్ణానందం పౌల్ట్రీనమూనాలను పరీక్షించగా ఏవియన్ ఇన్ఫ్లుఎంజా పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని, అరికట్టేందుకు అన్ని రకాల అత్యవసర చర్యలను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం పెద్దఅమిరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు వేల్పూరు గ్రామం కృష్ణానందం పౌల్ట్రీలో సోకిన ఏవియన్ ఇన్ఫ్లుఎంజాపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు




ఆదేశాలను జారీ చేసారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వేల్పూరు


- తరువాయి 2లో..

# బహుమతులు పొందిన విష్ణు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ డ్రోన్ టీమ్‌లు





**భీమవరం,మేజర్‌న్యూస్:**డాక్టర్‌బి.వీ.రాజు ఫౌండేషన్,శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి విష్ణు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలోని మూడవ సంవత్సరం ఇసిఇ విభాగం (డ్రోన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) టీమ్ ఈ నెల 7వ తేదీన అమరావతి లోని ఎస్ఎంఆర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన స్కై క్వెస్ట్ 2.0 హ్యాకథాన్ పోటీలలో డిజైన్ ఆన్ అటానమస్ పేలోడ్ (1 కేజీ) – డ్రాపింగ్ సిస్టమ్ విత్ ఏ పారాచూట్ కెన్ బీ మౌంటెడ్ ఆన్ టో థేయిర్ డ్రోన్స్' అనే అంశానికి ప్రథమ స్థానం (పదివేల నగదు బహుమతి), 3,4, సంవత్సరం ఇసిఇ విభాగం (డ్రోన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) టీమ్ ఈ నెల 6,7వ తేదీన విజయవాడలోని సిద్ధార్థ అకాడమీ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ నిర్వహించిన ఎ1 అటానమస్ హ్యాకథాన్ – 2025 పోటీలలో "సోయరింగ్ ఇంటలిజెన్స్ రివొల్యూషనోజ్ డ్రోన్స్ విత్ ఎ1 అనే అంశానికి రెండవ బహుమతి (పదివేల నగదు బహుమతి) సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు తెలియజేసారు.

ఈ సందర్భంగా విజేతల టీమ్స్ సభ్యులు ఆర్. జై సాయినాథ్, టి. ఈశ్వర్, ఎస్ శ్రీ దీక్షిత్,టి.శివ, ఏ.నవీన్, ఎస్.సీతారామ్,మెంటర్ డాక్టర్ ఒరుగు రంగారావుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.శ్రీ లక్ష్మి,ఇసిఇ విభాగాధిపతి ప్రొఫెసర్ కె.శ్రీనివాస్,డీన్స్,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతాం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో గత వైసిపి ప్రభుత్వం అన్ని రంగాలను నిర్లక్ష్యం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో నవ్యాంధ్ర నిర్మాణానికి కృషి చేస్తుందని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. కేంద్ర బడ్జెట్లో మధ్యతరగతి ప్రజలు, రైతాంగానికి మేలు చేసే విధంగా అనేక నిర్ణయాలు తీసుకున్నారని కొనియా డారు,ముఖ్యంగా 12 లక్షల ఆదాయం వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వడం శు భపరిణామన్నారు. దీనివల్ల దేశంలో 6.5 కోట్లమందికి ప్రయోజనం కలుగుతుందన్నారు.గత ప్రభుత్వం హయంలో ఇంటింటికి త్రాగునీరు అందించేందుకు కేంద్రం జలజీవన్ మిషన్ ద్వారా రూ.16 వేల కోట్లు మంజూరు చేస్తే, గత వైసిపి ప్రభుత్వం కేవలం 2 వేల కోట్లు ఖర్చు చేసి పథకాన్ని నిర్వీర్యం చేసిందని ఎద్దేవా చేశారు.

## 13 వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు

మొదటిపేజి తరువాయి

అభ్యర్ధి),14.చిక్కాల దుర్గారావు(స్వతంత్ర అభ్యర్ధి),15.తాళ్లూరి రమేష్(స్వతంత్ర అభ్యర్ధి), 16.దత్తాత్రేయ నోరి(స్వతంత్ర అభ్యర్ధి), 17.దిడ్ల వీరరాఘవులు(డివిరాఘవులు) (స్వతంత్ర అభ్యర్ధి), 18.దుర్గారావు పచ్చిగొళ్ల (స్వతంత్ర అభ్యర్ధి)19.దొరబాబు యాళ్ల (స్వతంత్ర అభ్యర్ధి)20. నీతిపూడి సత్యనారాయణ (స్వతంత్ర అభ్యర్ధి) 21. పినిపే నాగభూషణవర్మ (స్వతంత్ర అభ్యర్ధి)22. పిప్పళ్ల సుప్రజ(స్వతంత్ర అభ్యర్ధి), 23. పిల్లంగోళ్ల లీలా నగేష్(స్వతంత్ర అభ్యర్ధి),24.పేపకాయల రాజేంద్ర(శుభ) (స్వతంత్ర అభ్యర్ధి). 25.పేరాబత్తుల సత్యవాణి(స్వతంత్ర అభ్యర్ధి), 26.బాలాజీ గుండుమోలు(స్వతంత్ర అభ్యర్ధి),27.బొడ్డు శ్రీనివాసరావు (స్వతంత్ర అభ్యర్ధి),28.బొమ్మనబోయిన విఎస్ఆర్ మూర్తి (స్వతంత్ర అభ్యర్ధి), 29. బొమ్మిడి సన్నిరాజ్(స్వతంత్ర అభ్యర్ధి), 30.బండారు రామమోహన్ రావు(స్వతంత్ర అభ్యర్ధి), 31. భీమేశ్వరరావు చిక్కా(స్వతంత్ర అభ్యర్ధి), 32. మాకే దేవిప్రసాద్(స్వతంత్ర అభ్యర్ధి),33.మెర్ల శాస్త్రులు(స్వతంత్ర అభ్యర్ధి),34. మోకానఅంబేద్కర్ (స్వతంత్రఅభ్యర్ధి), 35.రాజపూడి (స్వతంత్ర అభ్యర్ధి),36.జెటి రామారావు(స్వతంత్ర అభ్యర్ధి), 37.రేవులగడ్డ మఖేష్ బాబు(స్వతంత్రఅభ్యర్ధి),38.వానపల్లిశివగణేష్ (స్వతంత్ర అభ్యర్ధి), 39.యం.శ్రీనివాస రావు (స్వతంత్ర అభ్యర్ధి),40.శ్రీనివాస్ విష్ణువఝుల(స్వతంత్ర అభ్యర్ధి),41.సత్తి రాజు స్వామి(స్వతంత్ర అభ్యర్ధి), 42. జి.వి. సుందర్(స్వతంత్ర అభ్యర్ధి)43. హాసన్ షరీఫ్.

## కౌలు రైతుల రక్షణ - సంక్షేమం కోసం

# నూతన చట్టాన్ని తీసుకురావాలి

### - కౌలు రైతు సంఘం

### జిల్లా అధ్యక్షులు తాటిపాముల రాంబాబు



**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** భూ యజమానులు తమ కుటుంబ సభ్యులకి, తమ చెప్పుచేతలలో ఉన్న వారికి, బినామీదారులకు గుర్తింపు కార్డులు ఇప్పించుకుంటున్నారని ఇటువంటి పరిస్థితుల్లో వడ్డీ వ్యాపారస్తుల కనుసన్నల్లోనే కౌలు సేద్యం జరుగుతుందని, సంఘం జిల్లా అధ్యక్షులు తాటిపాముల రాంబాబు పేర్కొన్నారు. రైతులు మరియు కౌలు రైతుల సమస్యలపై మంగళవారం పెంటపాడు మండలం తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ ఏడిద కోట శ్రీనివాస్ కు రైతులు, కౌలు రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారని, కోస్తా ప్రాంతాల్లో 80 నుండి 90 శాతం, రాయలసీమలో 60 శాతం, ఉత్తరాంధ్రలో 70 శాతం కౌలు వ్యవసాయం కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ ఎనిమిది నెలల కాలంలో 97 మంది పైగా రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇందులో 70 నుంచి 80% కౌలు రైతులే ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వంకా అప్పారావు, ఉయ్యూరి సత్యనారాయణ, దిద్దే నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో మన్యం బంద్ విజయవంతం

మొదటిపేజి తరువాయి

సంఘం (పివైఎల్) భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయు) సెంట్రల్ ఇండియా ఆఫ్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) తదితర ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో మొదటి రోజు బంద్ సంపూర్ణంగా నిర్వహించారు. ఈ బంద్ ను ఉద్దేశించి ప్రజాసంఘాల నాయకులు సరియం రామ్మోహన్, తెల్లం దుర్గారావు మాట్లాడుతూ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివాసి సమాజాన్ని ఆదివాసి ప్రాంతాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 12వ తేదీన జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఈ భూషణం,కట్టం నాగేశ్వరరావు, సీతారామయ్య, కొండలరావు తదితరులు నాయకత్వం వహించారు ,ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పశ్చిమ ఏజెన్సీ బంద్

మొదటిపేజి తరువాయి

ఆదివాసి ప్రాంతంలోటూరిజం అభివృద్ధికోసం పార్కులు హొటళ్లు రెస్టారెంట్లుకు పెట్టుబడులు పెట్టాలంటే చట్టాన్ని సవరించాలని మాట్లాడడం సరైంది కాదన్నారు. పెట్టుబడి దారుల అభివృద్ధి కోసం ఆదివాసి చట్టాలను సవరించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1/70 చట్టాన్ని సవరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని తెలియజేశారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతంలోఆదివాసీలకు రక్షణగా ఉన్న చట్టాలను తొలగించేం దుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి పోలోజు నాగేశ్వరరావు, పిడిఎస్యు జిల్లా వైస్ ప్రెసిడెంట్ వినోద్, తామ ముత్యాలమ్మ, ఉడతా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూరు కృష్ణానందం పౌల్ట్రీ మూనాల పరీక్షలో ఏవియన్ ఇన్ఫ్లుఎంజా..

మొదటిపేజి తరువాయి

గ్రామంలోని కృష్ణానందం పౌల్ట్రీలో నమూనాలను పరీక్షించగా ఏవియన్ ఇన్ఫ్లుఎంజా పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని, కృష్ణానందం పౌల్ట్రీ ఫామ్ నుండి 0–1 కి.మీ. ప్రాంతాన్ని ఇన్ఫెక్షన జోన్‌గా గుర్తించడం జరిగిందన్నారు. ఇన్ఫెక్షన్ జోన్‌లోని కోళ్ల ఫారాలను 3నెలలపాటుమూసివేయడం జరుగుతుంద న్నారు. ఇన్ఫెక్షన్ జోన్ నుండి 1–10 కి.మీ. ప్రాంతాన్ని సర్వేలెన్స్ జోన్‌గా (అలర్ట్ జోన్) గుర్తించడం జరిగిందన్నారు.17గ్రామాలు సర్వేలెన్స్ జోన్‌లో ఉన్నాయని, వాటిలో కొమరవరం ,అత్తిలి,కావలిపురం, ఇయెర్ చెరువు, గోటేరు, మండపాక, ఇరగగవరం, తేతలి, రేలంగి గుమ్మంపాడు, పాలి,ఒరిగేడు, బల్లిపాడు,తనుకియు,మల్లిపాడు, అర్జునిడిపాలెం ఉన్నాయన్నారు. ఈ పరిధిలోని అన్ని చికెన్ దుకాణాలు, గుడ్డులు దుకాణాలు మూసివేయడానికి ఆదేశించినట్లు తెలిపారు. వ్యాధి సోకిన మరియు హెచ్చరిక జోన్ (0–10 కి.మీ) లోపల , వెలుపల కోళ్లు ,గుడ్ల రవాణా పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. నిఘా ప్రాంతంలోని అన్ని పొలాలు మూడు వారాల పాటు పరిశీలనలో ఉంటాయని తెలిపారు. వేల్పూరు హైవే, వేల్పూరు రైల్వే గేటు, అత్తిలి, వీరభద్రపురం, మల్లిపూడి, కొత్తపాడు ప్రాంతాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వెటర్నరీ డాక్టర్, ఇతర సిబ్బందితో కలిపి 20 రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, వారి పరివేక్షణలో కోళ్ల తొలగింపు, పూడ్చి పెట్టె కార్యకలాపాల విధులను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్యం, పారవేయడం విధానాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డీఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మురళీకృష్ణ, జెడ్పి సిఇఓ సుబ్బారావు,డిపిఓ అరుణ శ్రీ,డిఎఫ్ఓ ఆశా కిరణ్, డిఎస్ఓ బి.సరోజ, డిఏం అండ్ హెచ్ఓ భాను నాయక్, రవాణా శాఖ అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్‌ను గెలిపించండి

## - గవర కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** అభివృద్ధి ,సంక్షేమం కోసం కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను గెలిపించాలని ,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర అభ్యర్థించారు,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం దిశగా పాలన సాగిస్తుందని . మంచి పాలనను మెచ్చి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కోరారు. పాలకొల్లు నియోజకవర్గంలో మంగళవారం పాలకొల్లు పట్టణ 22వ వార్డు, దొడ్డిపట్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థి రాజశేఖర్ గెలిస్తే అభివృద్ధి సంక్షేమం దిశగా మీకోసం పనిచేసే అవకాశం ఉంటుందని , అందువల్ల ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. సురేంద్ర మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల పాలనలో చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలనే సదుద్దేశంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్న అభివృద్ధి ,సంక్షేమం అమలకు వెనుకంజ వేయడం లేదన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ గత జగన్ ఐదేళ్ల రాక్షస, కక్ష సాధింపు, విధ్వంసం వంటి పాలన నుంచి విముక్తి పొంది నేడు చంద్రబాబు మంచి పాలనలో ప్రజలంతా ఆనందంగా ఉన్నారన్నారు. ప్రచార కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం టిడిపి పరిశీలకుడు పేచెట్టి చంద్రమౌళి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, మామిడి శెట్టి పెద్దిరాజు, కర్నేన గౌరు నాయుడు, ఉన్నమట్ల కబర్ధి, వట్టం గణేష్, బీరక ప్రసాదు, పొట్నూరి శ్రీనివాస్, అల్లం తాతాజీ, విన్నకోట గోపి, మల్లంపల్లి పకీర్ బాబు, బాణం మునుసూబు, తులా రామలింగేశ్వరరావు, కావలి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## 5వ తరగతి,ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు నోటిఫికేషన్

**ఏలూరు,మేజర్ న్యూస్:** డా.బి.అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి (ఇంగ్లీషు మాధ్యమం)ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశంకు బాలురు ,బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏలూరు,పశ్చిమగోదావరి జిల్లా సమన్వయ అధికారి బి.ఉమాకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు ఈ నెల 7వ తేదీ నుండి వచ్చే నెల మార్చి 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

ఏప్రిల్ 6వ తేదీ 5వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గం. నుండి 12 వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుండి 4.30 వరకు జరుగును. ఏలూరు జిల్లా నందు పాఠశాలలు:- బాలురు -2 (పెదవేగి,చింతలపూడి) బాలికలు5 (పోలాసానిపల్లి, వట్లూరు, ద్వారకతిరుమల, జంగారెడ్డిగూడెం, నూజివీడు) పశ్చిమ గోదావరి జిల్లా నందు పాఠశాలలు: - బాలురు - 3 (ఆరుగొలను, న్యూ ఆరుగోలను,యల్.బి.చర్ల నరసాపురం) బాలికలు - 1 (పెనుగొండ - ఆచంట) ఏలూరు జిల్లా నందు కళాశాలలు :- బాలురు-1(పెదవేగి),బాలికలు - 5(పొలాసానిపల్లి,వట్లూరు,ద్వారకతిరుమల, జంగారెడ్డిగూడెం ,నూజివీడు) పశ్చిమ గోదావరి జిల్లా నందు కళాశాలలు:బాలురు - 2 (ఆరుగొలను, యల్.బి.చర్ల నరసాపురం) సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు: కె.శేఖర్ 9963007079, టి. పవన్ 9666699243, సిహెచ్. వీరాస్వామి 970551508 నెంబర్లను సంప్రదించవచ్చున్నారు.

## 13,14 తేదీల్లో అమరావతిలో మంత్రులతో ఆక్వా రైతుల భేటీ



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఆక్వా పరిశ్రమకు సంబంధించి సమస్యలు రోజు రోజుకు పెరిగి పోతున్న కారణంగా ఈనెల 13,14 తేదీల్లో జై భారత్ ఆక్వా రైతు సంఘం తరపున అమరావతిలో మంత్రులను కలిసి తమ బాధలు చెప్పుకుంటామని, సంఘ అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు చెప్పారు. పాలకొల్లు ఎస్.ఎస్.ఎస్. కల్యాణ మండపంలో సంఘ రాష్ట్ర ముఖ్య నేతల సమావేశం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఆక్వా ఫీడ్ రేటు తగ్గిన తగ్గించడం లేదని, నాణ్యమైన సీడ్ దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అన్నారు. గతంలో ప్రోసెసింగ్ యార్డ్ యాజమాన్యం ఇచ్చిన హామీలు నెరవేరడం లేదని చెప్పారు. సీడ్ టెస్టింగ్ చెన్నైలో ఉందని ఆ ల్యాబ్ కు పంపించే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు,అలాగే ఈ సమస్యలను ముందుగా మంత్రి నిమ్మల రామానాయుడు ద్వారా మంత్రులను కలుస్తామని అయిన తమ సమస్య పరిష్కారం కాకపోతే రాష్ట్రంలోని రైతు సంఘలను ఒకే త్రాటిపై తెచ్చి ప్రభుత్వంతో పోరాడతామన్నారు.ఇంకా ఉపాధ్యక్షులు పెనమత్స వెంకట సత్యనారాయణ రాజు,టియు విఆర్.సుధీర్ రెడ్డి,కోడి విజయ్ భాస్కర్, కార్యదర్శి బోనం చినబాబు,గుంటూరి చంటిరాజు,మేడిది జాన్ రాజు, మేకా ఫణీంద్ర ప్రసాద్, బోనం రంగయ్య నాయుడు,దాట్ల సోమేశ్వరరాజు(సోంబాబు)అంగర వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాలరావు మృతి



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఏఎంసి, అర్బన్ బ్యాంకుల మాజీ డైరెక్టర్ కంచర్ల గోపాలరావు (92) మంగళవారం ఉదయం మరణించారు. ఆయన సుమారు 40 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీలో సేవలందించారు.అర్బన్ బ్యాంక్, ఏఎంసీల డైరెక్టర్ గా పనిచేశారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు. మండలంలోని వారి స్వగ్రామం తూర్పు తాళ్లు గ్రామంలో మృతి చెందారు. నియోజకవర్గానికి చెందిన పలువురు రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారులు, ప్రముఖులు గోపాలరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## మండవల్లి మండల కాపు సంఘ అధ్యక్షుడిగా నందకిషోర్





**మండవల్లి,మేజర్ న్యూస్ :** మండవల్లి మండల కాపు సంఘ అధ్యక్షుడిగా పెరికేగూడెం గ్రామానికి చెందిన చెన్నం శెట్టి నందకిషోర్ నియమితులయ్యారు. ఇటీవల పెడన నియోజకవర్గం నరసప్ప చెరువు నందు కృష్ణా జిల్లా అధ్యక్షుడు కూనసాని నాగబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతీయ కాపు సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ నాయుడు చేతుల మీదుగా నందకిషోర్ మండవల్లి మండల అధ్యక్షుడిగా ధ్రువీకరణ పత్రం అందుకోవడం జరిగింది.

నియమితులైన నందకిషోర్ మాట్లాడుతూ తనను నమ్మి అధ్యక్ష బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

కాపుల ఐక్యతకు, సంఘ పటిష్టతకు కృషి చేస్తానని పేర్కొన్నారు. నందకిషోర్ 2009లో ప్రజారాజ్యంలో జాయిన్ అయ్యి జనసేన పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

# పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావుకి ఘన నివాళి

**ఏలూరు,మేజర్ న్యూస్:** సాహిత్య మండలి ప్రాంగణంలో ఘంటసాల విగ్రహానికి మంగళవారం 51వ వర్ధంతి సందర్భంగా ఘంటసాల సంగీత కళాశాల అధ్యక్షురాలు విష్ణువఝుల రేవతి పుష్పమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం జిల్లా రిజిస్ట్రార్ లంకా వెంకటేశ్వర్లు, వళ్ళకవి శ్రీనివాస రావు,పెదపాటి రామకృష్ణ,రామ్ కుమార్ ప్రభుతులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా రిజిస్ట్రార్ లంకా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజానికి మేలు చేసిన అనేక మందిలో ఘంటసాల ఒకరని వారు పాడిన పాటలు ఇప్పటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని ,అటువంటి మహనీయుల విగ్రహాలను ఆంధ్రప్రదేశ్ లో ప్రతీ చోట జిల్లా, టౌన్, మండలం , గ్రామ గ్రామాన నెలకొల్పే కార్యక్రమాన్ని సాంస్కృతిక శాఖ చేపట్టా లని తెలియ జేశారు. హేలాపురి కళా కారుల సంఘం అధ్యక్షులు పెదపాటి రామకృష్ణ మాట్లాడుతూ నాలుగు సంవత్సరముల క్రితం సాహిత్య మండలి ఆవరణలో ఘంటసాల విగ్రహం నెలకొల్పటం,ప్రతీ సంవత్సరం వారి జన్మ దినం,వర్ధంతి వేడుకలను, పురస్కరించుకుని నివాళి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు సంస్థ కార్యదర్శి పుల్లాభోట్ల పురుషోత్తంను



కృతజ్ఞతలతో అభినందించారు. గాయకులు శ్రీహరి కోటి, ఆచారి, శ్రీనివాస్ ఘంటసాల మధుర గీతాలను పాడి వారి గానముతో నివాళి అర్పించారు.సాహిత్య మండలి ప్రధాన కార్యదర్శి పురుషోత్తమ రావు,కార్యక్రమంకి విచ్చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమములో సత్యనారాయణ, వెంకట్రావు, సత్యవాణి,విజయలక్ష్మి, అజయ్ కుమార్, విజయ్,మిల్టన్,నరసింహారావు మొదలగు ప్రముఖులు ,అభిమానులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాద మృతుడు గుర్తింపు

**ఏలూరు,మేజర్ న్యూస్:** మృతుడు గుర్తింపు. మృతుడు రోకళ్ళ. సూర్యనారాయణ, తండ్రి రాములు, ఎ/54, గోకర్నపురం గ్రామం, శ్రీకాకుళం జిల్లా. మృతుడు గత నెల రోజులుగా హైదరాబాద్‌లో కూలిపనులు చేసుకుంటూ, తన స్వగ్రామం వెళ్లే నిమిత్తం రైలు బండిలో ప్రయాణం చేయుచూ ప్రమాదవశాత్తు గన్నవరం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు బండి నుంచి జారిపడి మృతి చెందినాడు.

ఈరోజు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో శవపంచనామా అయిన అనంతరం ఏలూరు రైల్వే ఎస్ఐ పి. సైమన్ మృతదేహాన్ని వారి రక్త బంధువులకు అప్పగించారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా కట్టుదిట్టమైన రక్షణ చర్యలు





– ఓ ఎన్ జి సి ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ నాగరాణి సూచన

**భీమవరం,మేజర్ న్యూస్:** దేశాభివృద్ధికి చమురు, గ్యాస్ ఉత్పత్తులను వెలికి తీయడం ఎంత ముఖ్యమో, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలకు ఇబ్బంది లేకుండా కట్టుదిట్టమైన రక్షణ చర్యలు తీసుకోవడం అంతే ముఖ్యమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఓ ఎన్ జి సి ప్రతినిధులకు సూచించారు ఓఎన్జిసి 20 బావుల త్రవ్వకాల ద్వారా చమురు, గ్యాస్ ఉత్పత్తి చేసేందుకు ప్రతిపాదించిన భీమవరం మండలం నాగిడిపాలెం, దెయ్యాలతిప్ప, నాగేంద్ర పురం గ్రామాల ప్రజలతో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ చేసి నివేదికను సమర్పించాల్సి ఉంది. ఈ సందర్భంలో మంగళవారం నాగిడి పాలెం తుఫాను పునరావాస కేంద్రం ఖాళీ ప్రదేశంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నాగిడిపాలెం, దెయ్యాల తిప్ప, నాగేంద్రపురం ప్రాంతాల అభివృద్ధికి ఓఎన్జిసి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారి సంక్షేమం చూడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బోర్‌వెల్స్ డ్రిల్లింగ్ చేసేటప్పుడు స్థానిక నివాసితులకు ముందస్తు సమాచారం అందజేయమన్నారు. గ్యాస్ లీకేజీల సమాచారం అందరూ తెలుసుకునేందుకు సెన్సార్లను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానికంగా చదువుకున్న యువతకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణను అందించి, ఉద్యోగాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు.అలాగే మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనకు పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు.ఆయా గ్రామాల ప్రజలకు పని కల్పించేందుకు పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. త్రాగునీటి వనరులను తరచూ పరిశీలించి,శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కాలుష్య మండలి చీఫ్ ఇంజనీర్ పి.ప్రసాదరావు, పిసిబి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వరరావు, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, ఎంపీడీవో, ఎన్.ఎం గంగాధర్ రావు, అగ్నికులక్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సిహెచ్.పాపారావు, పర్యావరణ పరిరక్షణ సమితి ప్రతినిధి జె.టి రామారావు, సామాజిక కార్యకర్త చెన్నకేశవరెడ్డి, నాగేంద్రపురం సర్పంచ్ నాగిడి దుర్గాభవాని, దెయ్యాల తిప్ప సర్పంచ్ శ్రీనివాసరావు, నాగిడి పాలెం సర్పంచ్, స్థానిక ప్రజలు తిరుమాని రమాదేవి, తిరుమాని డాంగే బాబు, మెగా వెంకటేశ్వర్లు, ఓఎన్జిసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఉపాధ్యాయుల రక్తదానం




నరసాపురం,మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు నర్సాపురం, మొగల్తూరు మండలాల్లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో దాసి రాజు హాజరై మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో రక్తం అందుబాటులో లేక ఎంతోమంది మరణిస్తున్నారని, అటువంటి ఇబ్బందులు రాకుండా ముందుగానే రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ ద్వారా నిలవ ఉంచటం జరుగుతుందన్నారు. మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాని కూడా రక్తదానం చేశారు.డిఈఓ నారాయణ ,ఎంఈఓ పుష్పరాజ్యం,రెడ్‌క్రాస్‌సమన్వయకర్త ఎనుముల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 13 నుండి పీసా అధ్యక్ష , కార్యదర్శులకు శిక్షణ



**కుక్కునూర్, మేజర్ న్యూస్ :** ఇటీవల ఏజెన్సీ ప్రాంతంలో పీసా కమిటీలకు ఎన్ని కలు నిర్వహించటం జరిగిందని పీసా అధ్యక్షులు కార్యద ర్శులుగా ఎన్నిక కాబడిన వారికి ,ఎం పీపీ జడ్పిటిసి ఎంపీటీసీలకు సర్పం చులకు వార్డు మెంబర్లకు వివిధ శాఖల అధికారులకు ఈనెల 13 నుండి 20 వరకు కుక్కునూరు హై స్కూల్ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో నరసింహారావు ఒక ప్రకటనలో తెలియజేశారు

# గిరిజన చట్టాల అమలుపై అపోహలొద్దు

– శాసనసభ్యులు చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** గిరిజన చట్టాల అమలుపై అపోహలొద్దని గిరిజనుల అభివృద్ధికి ఏజెన్సీ చట్టాల అమలుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. సోమవారం బర్రింకులపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా నేతలు గిరిజన చట్టాల పైన అసత్య ప్రచారాలు చేయడం ఖండిస్తున్నామన్నారు. గిరిజన హక్కులు కాపాడడానికే పీసా కమిటీ ఎన్నికలు నిర్వహించామని గుర్తు చేశారు. జీవో నెంబర్ 3 అమలు చేయాలని శాసనసభ సాక్షిగా ప్రభుత్వాన్ని కోరినట్లు గుర్తు చేశారు. ఎన్డీఏ కూటమి 1/70 చట్టాన్ని అమలుకు కట్టుబడి ఉందని అన్నారు. ఏజెన్సీ గ్రామాలలో విద్యా ఉద్యోగ కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. వైఎస్ఆర్సిపి చేసే అసత్య ప్రచారాలవలన కొందరు గిరిజనులు మన్యం బంద్‌కు పిలుపునివ్వడం దురదృష్టకర మన్నారు. గిరిజన ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి మోడీ కట్టుబడి ఉన్నారని దానికి నిదర్శనమే పోలవరం నియోజకవర్గంలో గిరిజన ప్రాంతాలలో జరిగే అభివృద్ధి చూడాలని సూచించారు. తప్పుడు ప్రచారాలు నమ్మి గిరిజనులు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించాలని గిరిజనులను కోరుతున్నట్లు తెలిపారు. 1/70 చట్టాలను గాని గిరిజన చట్టాలను యధావిధిగా అమలు చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గిరిజనుల అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న చిన్న విషయాలను కొందరి పెద్దవిగా చూపించి మాయమాటలు చెప్పి గిరిజనులను మభ్యపెడుతున్నట్లు ఆరోపించారు.

## యునాని వైద్య శిబిరంలో 65 మందికి వైద్య సేవలు




**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని యునాని వైద్యశాలలో జాతీయ యునాని డే సందర్భంగా మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు యునాని వైద్యాధికారి డా.జి.రఘునాథ్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రాంతీయ ఉపసంచాలకులు డా.కె. కల్పనాకటాక్షం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యునాని వైద్యం ప్రాముఖ్యను గూర్చి వివరించారు. అనంతరం 65 మందికి వైద్య సేవలు అందించారు. కార్యక్రమానికి ముందు హకీమ్ అజ్మల్ ఖాన్ 157వ జన్మదినం సందర్భంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో బుట్టాయిగూడెం వైద్యాధికారి డా.జి.ప్రియదర్శిని,డా.కె.ఎల్. సుభద్ర,డా.కె.రాణి, వైద్య సిబ్బంది ఎం.కె జమ, బ్రహ్మానందం,పెర్సిమణి,తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం అవగాహన సదస్సు




**ఏలూరు,మేజర్ న్యూస్:** సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా 180 దేశాలు పాటిస్తున్నాయని నేషనల్ ఇన్ఫార్మెటిక్స్ సెంటర్ డిఐఓ భానుప్రకాష్ అన్నారు. మంగళ వారం స్థానిక సర్. సిఆర్.రెడ్డి కళాశాలలో నేషనల్ ఇన్ఫార్మెటిక్స్ సెంటర్ డిఐఓ భానుప్రకాష్ ఆధ్వర్యంలో దినోత్సవ వేడుకలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమంలో డిఐఓ భానుప్రకాష్ మాట్లాడుతూ ఈ నెల 11న ప్రపంచ వ్యాప్తంగా 180 దేశాలు సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవాన్ని పాటిస్తున్నాయని తెలిపారు.మెరుగైన ఇంటర్నెట్ కోసం డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణకోసం 2025 ముసాయిదాను భారత ప్రభుత్వం జనవరిలో విడుదల చేసిందని తెలిపారు. దీని ద్వారా వ్యక్తిగత సమాచార గోప్యత పౌరుల ప్రాథమిక హక్కుగా గుర్తిస్తారని తెలిపారు.అభ్యంతరకర సమాచారం, చిత్రాలు, వీడియోలను ఇంటర్నెట్ ఆన్ లైన్ నుండి తొలగించమని కోరే హక్కును డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ చట్టం 2023 సెక్షన్–12(3) కల్పిస్తుందని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఇంటర్నెట్ ఎలా ఉపయోగించే అంశాలను తెలిపారు. కార్యక్రమంలో సర్. సి.ఆర్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామరాజు, కరస్పాండెంట్ విష్ణుమోహన్, కో–ఆర్డినేటర్ ఎడిఐఓ సుజాత, కాలేజీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ సర్వే ద్వారా అవగాహన



పాలకొల్లు ,మేజర్ న్యూస్: మండలంలో లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పూలపల్లి గ్రామంలో మండల స్థాయి లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాల ప్రకారం. చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ సర్వే ద్వారా ఏఎన్ఎం. ఎం ఎల్ హెచ్ పి.అంగన్వాడీ టీచర్. ఆశా కార్యకర్త ద్వారా అంగవైకల్యం కలిగిన వారిని సర్వే ద్వారా గుర్తించి వారికి తగిన సలహాలు సూచనలు సహాయ కార్యక్రమాలు వివరించడం జరిగిందని అడ్వకేట్ ఎం.ఎన్.పల్లవి తెలిపారు. అలాగే ఎవరికైతే అనారోగ్య సమస్యలు ఉంటాయో వారికి ఆరోగ్య సహాయ సహకారాలు. పెన్షన్ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పంచాయతీ కార్యదర్శి పాలా శ్రీనివాస్. జీఎంఎస్ కె వి వరలక్ష్మి.ఏఎన్ఎం.జే. విజయ శాంతి. ఎం ఎల్ హెచ్ పి. ఈద స్రవంతి. అంగన్వాడి కార్యకర్త గొల్ల రజిని. రూప. హేమలత. కమిటీ సభ్యులు హేమ.ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ జి సంఘాల మహిళల జీవనోపాధికి చర్యలు

– ఎంపీ పుట్టా మహేష్‌కు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద్



**ఢిల్లీ/ఏలూరు,మేజర్ న్యూస్:** స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధి పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దీనిలో భాగంగా ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ఫ్లాట్ ఫాంలలో ఉత్పత్తులు విక్రయించుకునే వెసులుబాటు కల్పించినట్లు కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ తెలిపారు. స్వయం సహాయక బృందాలు ఆన్‌లైన్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫాంల యాక్సెస్, వినియోగానికి సంబంధించి ప్రభుత్వం ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో గ్రామీణ పారిశ్రామికవేత్తలు,పరిశ్రమల ఉనికిని పెంచడానికి చేపట్టిన కార్యక్రమాలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద్ మంగళవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో స్వయం సహాయక సంఘాల ఉనికిని పెంచడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ స్వయంప్రతిపత్త సంస్థల ద్వారా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్‌మెంట్,ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ద్వారా కార్యక్రమాలు చేపట్టిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఎంట్రప్రెన్యూర్ షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కోసం చేపట్టిన పైలట్ ప్రాజెక్ట్ కింద అమెజాన్‌కు 693, ఫ్లిప్‌కార్ట్‌కు 744, విల్లా మార్ట్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు 830 స్వయం సహాయక సంఘాల అనుసంధానాన్ని ఇన్‌స్టిట్యూట్ సులభతరం చేసిందని, స్కిల్ అక్విజిషన్, నాలెడ్జ్ అవేర్‌నెస్ కింద 3వేల మంది ట్రైనీలకు ఇ-కామర్స్‌పై 7 రోజుల కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ పూర్తయిందని కేంద్ర మంత్రి బదులిచ్చారు.

ఈ కామర్స్ ఫ్లాట్ ఫారం బోర్డులో దేశవ్యాప్తంగా 32,437 స్వయం సహాయక సభ్యులకు అవకాశం కల్పించగా ఏపీలో 6,462 మంది స్వయం సహాయక సభ్యులను చేర్చినట్లు కేంద్ర మంత్రి బదులిచ్చారు.

# దేశంలో ఎక్కడ ఉన్నా జన సైనికులకు తోడుగా ఉంటా

– శాసనసభ్యులు చిర్రి బాలరాజు వెల్లడి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** జనసేన పార్టీ జనసేన సైనికులు దేశంలో ఎక్కడ ఉన్న వారికి అన్నివేళలా తోడ్పాటుగా ఉంటానని శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అశ్వరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థి ఉమాదేవి కుమారుడు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురి కావడంతో శరీర భాగాలు కాలడంతో వారిని వారి కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్రం అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్‌తో కలిసి పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజు బాధితుడని పరామర్శించి ఉమాదేవి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పివారి కుటుంబానికి జనసేన పార్టీ నుంచి భరోసా కల్పిస్తూ పార్టీ ఎప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ దేగల రాము, జీలుగుమిల్లి మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# భూ సంబంధిత కోర్టు కేసులు,తగదాలు పరిష్కారంపై దృష్టి

– అధికారులకు జేసి టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశం



**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టరేట్ జాయింటు కలెక్టరు ఛాంబరు నందు జిల్లా రెవిన్యూ అధికారి,ఆర్డీవోలు, మండల తహశీల్దార్లు, సెక్షన్ సూపరి ంటెండెంట్స్‌తో మంగళవారం భూ సంబంధిత కోర్టు కేసులు,భూ సంబంధిత తగదాలు పరిష్కారంపై గూగుల్ మీట్ జిల్లా జాయింటు కలెక్టరు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ అమరావతి ఉన్నత న్యాయ స్థానంలో పెండింగ్ ఉన్న భూ సంబంధిత కోర్టు కేసులు, భూ సంబంధిత తగదాలు, తదితర కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. అన్ని పెండింగు కేసులపై కౌంటర్లను ఎప్పటికప్పుడు దాఖలు చేసి, కేసులు పరిష్కారంకు సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. భూ పరిపాలనా వారి సూచనలను జిల్లా అధికారులకు వివరిస్తూ, కౌంటరు అఫిడవిట్లు దాఖలు చేసి కోర్టు ఉత్తర్వులను అమలుపరిచి, ప్రభుత్వ ఆస్తులను, భూములను కాపాడాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. గూగుల్ మీట్ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఛాంబరు నుండి జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, నరసాపురం,భీమవరం, తాడేపల్లిగూడెం ఆర్డీవోలు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో వారి కార్యాలయం నుండి హాజరయ్యారు.

# లచ్చిగూడెంలో ఆర్అండ్ఆర్ గ్రామ సభ



కుక్కునూర్,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లచ్చిగూడెం పోచారం గ్రామాలు పోలవరం పంపు గ్రామాలుగా 41 కాంటూరులో వదలకు ముంపు కావడంతో గతంలో అధికారులు సర్వే చేసి ఉన్నారు వాటి ఆధారంగా మంగళవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి,ఆర్ అండ్ ప్రత్యేక అధికారి అయినా రాములు నాయక్ లచ్చిగూడెంలో గ్రామసభ ఏర్పాటు చేసి నిర్వాసితుల జాబితాలను గ్రామస్తులకు చదివి వినిపించారు. వాటిపై మీ అభ్యంత రాలు,సమస్యలు ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని అలాగే మీ అందరికి కూడా న్యాయం చేస్తామని వారు సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ రమేష్ బాబు, మధు భారతి,ఎంపీడీవో నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి వంతుల విధానాన్ని పరిశీలించిన అధికారులు



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** రామన్నపాలెం బ్రాంచ్ లక్ష్మణే శ్వరం పంట కాలువ వంతులు వారి విధానాన్ని, నీటి సరఫరాను ఇరిగేషన్ ఏఈ మంగళవారం పరిశీలించారు. కాలవ శివారు ప్రాంతం వరకు సాగునీరు అందుతుందా లేదా అనేది రైతులను అడిగి తెలుసుకున్నారు. వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గుబ్బల మారాజు, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి బాబులు తదితరులు పంట కాలవలో గుర్రపు డెక్కను తొలగించాలని కోరారు. చాలామంది రైతులు సార్వసాగు చేపట్టలేదని,దాల్వాలో సాగునీరు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వంతుల వారి విధానాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాగునీటి సరఫరాకు ఇబ్బంది ఉండదని ఏ ఈ తెలిపారు.

## విప్‌ల సమావేశంలో పాల్గొన్న నాయకర్



**అమరావతి, నరసాపురం, మేజర్ న్యూస్:** అసెంబ్లీ కమిటీ హాలులో ప్రభుత్వ విప్‌లతో మంగళవారం జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతున్నందున పూర్తిస్థాయిలో ఎమ్మెల్యేలు హాజరు ఉండేలా చూసుకోవాలి తమ తమ పరిధిలో ఉన్న రెండు పార్లమెంట్ స్థానాల ఎమ్మెల్యే హాజరుపై బాధ్యత తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు నాయకర్ తెలిపారు. సభలో ఏ ఎమ్మెల్యే ఏ అంశం మాట్లాడాలి సబ్జెక్టుల విభజన తదితర సమస్యలపై చర్చించారు.ఈనెల 22,23వ తేదీల్లో నిర్వహించే ఎమ్మెల్యేలకు అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించినట్టు ఆయన తెలిపారు.

# కూటమి అభ్యర్థి గెలుపు కోసం షరీఫ్, కొత్తపల్లి,రామరాజు ప్రచారం





**నర్సాపురం, మేజర్ న్యూస్:** కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పే రాబత్తుల రాజశేఖర్‌కు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూ నియోజకవర్గంలోని పలు కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు తదితరచోట్ల విస్తృత ప్రచారం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ షరీఫ్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, నియోజకవర్గ తెలుగుదేశం కన్వీనర్ పొత్తూరి రామరాజులు ఈ సందర్భ ంగా మాట్లాడుతూ కూటమి అభ్యర్థికి ఓట్లు వేయవలసిన ఆవశ్యకతను వివరించారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి వై యన్ .కాలేజీ పోస్ట్ ఆఫీస్, గర్ల్స్ హైస్కూల్, వశిష్ట స్కూల్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఆఫీస్, ఎం.ఆర్.ఓ ఆఫీస్,సబ్ ట్రెజరీ సబ్ రిజిస్టర్ ఆఫీస్, సబ్ రిజిస్టర్ ఆఫీస్, టైలర్ హై స్కూల్, సబ్ జైల్, టౌన్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, ఎలిమెంటరీ హైస్కూల్, శ్రీ సూర్య కాలేజ్, ఆదిత్య కాలేజ్, చైతన్య హై స్కూల్, పీచుపాలెం మున్సిపల్ హై స్కూల్, గవర్నమెంట్ హాస్పిటల్, మున్సిపల్ సచివాలయం ఆఫీస్,లు ప్రైవేట్ హాస్పిటల్స్, బ్యాంక్స్ తదితరచోట్ల ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం ఎమ్మెల్సీ అబ్జర్వర్ వి.సూర్యనారాయణ రాజు, నర్సాపురం నియోజకవర్గ అబ్జర్వర్ గుత్తుల సాయి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అభిమానులు, తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగముగా మంగళవారం డీటీసీ కార్యాలయములో పట్టణములోని ఆటో, మ్యాక్సీ, హెవీ డ్రైవింగ్ స్కూల్ డ్రైవర్లకు రహదారి భద్రతపై రవాణా శాఖ తనిఖీ అధికారులు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిసి షేక్ కరీం మాట్లాడుతూ పౌరులను, విద్యార్థులను వారివారి గమ్యస్థానాలకు చేర్చే విషయములో ప్రతి డ్రైవరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మద్యం సేవించి అస్సలు వాహనం నడపవద్దని, దానివలని మెదడు మొద్దుబారి, వివేచనా కోల్పోయి డ్రైవింగ్ పై పట్టుతప్పి ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని గుర్తుచేశారు. గుడ్ సమారిటన్‌లా గురించి వివరిస్తూ.. గతములో ప్రమాదానికి గురైన వారిని ఆసుపత్రికి తరలించిన వ్యక్తిని పోలీస్ స్టేషన్ ,కోర్టులకు తిప్పేవారని, అందువలన క్షతగాత్రులకు త్వరితగతిన సహాయము అందక ప్రణాలు కోల్పోయేవారని, ఈ రోజుల్లో అటువంటి పరిస్థితులు మారాయన్నారు. క్షతగాత్రులను త్వరితగతిన ఆసుపత్రికి తరలించిన వారికి ప్రభుత్వాలు ప్రోత్సహకాలు అందించి ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. రహదారి ప్రమాదనికి గురైనవారిని రక్షించేందుకు మొదటి 60 నిమిషాల సమయం ఎంతో విలువైనదని అయన తెలిపారు. ఈ కార్యక్రమానికి 95 మంది డ్రైవర్లు హాజరయ్యారు. ఆర్టీఓ ఆర్టీఓ కె.ఎస్.ఎం.వి.కృష్ణారావు, ప్రరిపాలన అధికారులు ఎం.రాము, ఎం.ఆనంద్ కుమార్, వాహన తనిఖీ అధికారులు బి.శేఖర్, దుర్గ విఠల్, వై.సురేష్ బాబు, ఎస్.జగదీశ్, అజ్మీరా బద్దు, ఎం.డి. జమీర్, వై.ఎస్.వి. కళ్యాణి, పి.నరేంద్ర బాబు,డి.ప్రజ్ఞ, సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

# ఘనంగా ఘంటసాల వర్ధంతి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానిక వీకర్స్ కాలనీలో ఘంటసాల గానసభ తాడేపల్లిగూడెం నిర్వహిస్తున్న 48 వ వార్షికోత్సవ కార్యక్రమం లో భాగంగా ఘంటసాల విగ్రహం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గానసభ ఆధ్యక్షులు ఖాసీం మాట్లాడుతూ తెలుగువారి కీర్తి నలుమూలల వ్యాపింప చేసిన ఘనత ఘంటసాల కి దక్కుతుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా శిల్పి దేవికరాణి ఉడయార్ మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఘంటసాల గానం ఉంటుందని కొనియాడారు. ఉడయార్, ఇండియన్ ఐడియల్ విన్నర్ నజారుద్దీన్ కి దుశాలువా వేసి, కంకణం తొడిగి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఐడియల్ విన్నర్ నజీరుద్దీన్, ఎస్బిఐ రిటైర్డ్ జనరల్ మేనేజర్ జి కె మూర్తి, అల్లం శంకరరావు, ఎన్ఎస్ఆర్ మూర్తి, ఈవివి సత్యనారాయణ, ఏలూరు నుంచి దుర్గారావు, నాగూర్ తీడా జగదీశ్ ,మన్సూర్ అబ్బులు గోపయ్య, అంజి, బాజీ,సుస్మిత,తదితరులు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# వైకల్యం కలిగిన బాలలకు అందించే సేవలపై పరిశీలన

### - న్యాయమూర్తి విజయదుర్గ

**నర్సాపురం,మేజర్ న్యూస్ :** 2024 లో నల్సా రూపొందించిన మానసిక, శారీరక వైకల్యం కలిగిన వారికి చిన్న పిల్లలకి అందించే న్యాయ సేవలు అనే పథకాల పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ,ఉమ్మడి గోదావరి జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు ఇంటింటి పరిశీలన నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సెవాధికారా సంస్థ ఛైర్ పర్సన్, 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి.విజయ దుర్గ తెలిపారు. మంగళవారం నర్సాపురంలో ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. నర్సాపురం అర్బన్,రూరల్,యలమంచిలి, మొగల్తూరు మండలాల్లో సోమవారంనుండి 24వ తారీకు వరకు డోర్ టూ డోర్ క్యాంపెయిన్ చేయుటకు మండలాల వారీగా టీమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో టీమ్‌లో ప్యానల్ లాయర్, పి.ఎల్.వి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏ.ఎన్.ఎం., అంగన్ వాడీ వర్కర్, ఆశా వర్కర్ ఉంటారన్నారు. వీరందరూ అంగవైకల్యం,మానసిక ఆరోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి,వారికి సంభందించిన ప్రభుత్వ పథకాల గురించి వివరించడం, సదరం ఆన్ లైన్ అప్లికేషన్ గురించి , గ్రామాల్లో చిన్న పిల్లల వివాహం చట్టం,వాటి పరిణామాలు వివరించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సహకారం అందించాలని న్యాయమూర్తి కోరారు.

# కైకలూరు పరిధిలోని సీసీ కెమెరాలు ఏర్పాటు రూ.3 లక్షల విరాళం

### - విశిష్టమైన పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం



**కైకలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు టౌన్ పరిధిలో సీసీ కెమెరాలు నెలకొల్పుట కొరకు పైలట్ ప్రాజెక్ట్‌గా నిర్ణయించిన దానిపై టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ,ఎస్ఐలు శ్రీనివాస్, వెంకట్ కుమార్ లు ప్రజలకు సీసీ కెమెరాల యొక్క ఉపయోగాలను గురించి అవగాహన సదస్సు నిర్వహించినారు. టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో టౌన్ అంతటా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఓ విశేషమైన పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించినారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా,ఇటీవల కాలంలో టౌన్‌లోని గోల్డ్ అండ్ గోల్డ్ ఫైనాన్స్ షాప్ యజమానులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ ఇన్స్పెక్టర్ కృష్ణ పాల్గొని సీసీ కెమెరాల వ్యవస్థను బలోపేతం చేయడానికి వ్యాపార వర్గాల సహకారం అత్యవసరమని కోరారు.

ఈ అవగాహన కు స్పందనగా,గోల్డ్ ఫైనాన్స్ షాప్ యజమానులు తమ వంతు సహాయంగా ?3 లక్షల రూపాయలు అందజేశారు. ఈ నిధులను సీసీ కెమెరాల స్థాపన,పర్యవేక్షణ, నిర్వహణ కోసం సీసీ కెమెరా టెక్నీషియన్ హరికి అందించారు. టౌన్ పరిధిలో భద్రతా పరంగా సీసీ కెమెరాల ప్రాధాన్యతను గుర్తించి సహాయ సహకారాలు అందించిన బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అండ్ పాన్ మర్చంట్స్ అసోసియేషన్‌కు పోలీస్ అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి శ్రీనివాసరావు, కొనిజెటి నారాయణ, గుర్రం రాంబాబు, బచ్చు నరసింహారావు, బచ్చు మురళి, మెంటా దిలీప్, బొగ్గవరపు శ్యాము తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులు నిర్వహిస్తున్న ఇద్దరి అరెస్టు



**కుక్కునూరు,మేజర్ న్యూస్:** ఇటీవల సామాజిక మాధ్యమాలలోలి మద్యం బెల్టు షాపులకు డోర్ డెలివరీ చేస్తున్న వ్యాన్‌లు శీర్షికన వచ్చిన వార్తపై డైరెక్టర్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాల మేరకు స్టేట్ టాస్కోర్స్ సిబ్బంది డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ శ్రీలత సూచనలతో ఎన్ఫోర్స్మెంట్ వారు, జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మంగళవారం కుక్కునూరులో దాడులు జరిపారు. ఈ దాడులలో కుక్కునూరు మండలంలో బెల్టు షాపులు నిర్వహిస్తున్న ఇద్దరిని అరెస్టు చేయడం జరిగింది. వారు ఇచ్చిన సమాచారం మేరకు వారికి వ్యాన్‌లో ఉప్పేరు మద్యం షాపు నుండి మద్యం సరఫరా చేసిన చిన్ని రవికుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేయడానికి ప్రయత్నించగా వ్యక్తి వాహనాన్ని(ఎపి 39 టివి 2190 వదిలి తప్పించుకుపోగా అతని కొరకు గాలింపు జరుగుతుంది. మద్యం సరఫరా చేసిన మద్యం షాపుపై కూడా తదుపరి చర్యలు ప్రారంభించడం జరిగింది. పట్టుబడిన బదు గుల నాగేశ్వరరావు అనే వ్యక్తి నుండి 12 మద్యం సీసాలు,నంద్రు నరేష్ నుండి పది మద్యం సీసాలు స్వాధీనం చేసుకోని వారికి మద్యం సరఫరా చేసిన వ్యాను కూడా సీజ్ చేయడం జరిగింది. ఈ దాడుల్లో స్టేట్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సూపరింటెండెంట్, ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్, ఏ ఈ ఎస్, సిబ్బంది జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై నరసన్న గ్రామోత్సవం





**ద్వారకతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి దత్తత దేవాలయమైన ఐ యస్ జగన్నాథపురం లోని సుందరగిరిపై స్వయం వ్యక్తిగా కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవముగా జరుగుచున్నాయి. దానిలో భాగంగా మంగళవారం సాయంత్రం గరుడ వాహనంపై గ్రామోత్సవాన్ని అత్యంత వైభవముగా నిర్వహించారు. ముందుగా కొండపైన ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన గరుడ వాహనంపై స్వామి అమ్మవార్లను ఉంచి అర్చకులు శాస్త్రోత్త్వముగా పూజలు నిర్వహించారు. అనంతరం మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని టెంకాయలు సమర్పించి, హారతులు ఇచ్చారు

## శాశ్వత విద్యా అన్నదానానికి విరాళాలు





**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమ ల చిన్న వెంకన్న ఆలయానికి ఏలూరు నగరానికి చెందిన గొడవర్తి శంకర్రావు రూ1లక్ష 5వేలు, యమ్మానూరు రవితేజ రూ1లక్ష 116లు ముందుగా కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన వారు స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

అనంతరం ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి శాశ్వత నిత్య అన్నదాన పథకానిక విరాళాలు అందించారు. దాతలకు దేవాలయ సూపరింటెండెంట్ హైగ్రీవాచార్యులు బాండ్ పత్రాలు స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

# యేసు పరిశుద్ధుడు - సర్వశక్తి మంతులు

## - ప్రపంచ మానవాళి పాపాల విముక్తి కోసం మోకరిల్లి ప్రార్థించండి





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రభువైన ఏసుక్రీస్తు పరిశుద్ధులని, సర్వశక్తిమంతులని, పేదల,దీనుల,అభాగ్యుల రక్షకుడని నూజివీడు పట్టణ ఆర్సియం ప్యారిష్ విచారణ కర్తలు, వికార్ ఫోరెన్ రెవ. ఫాదర్ లాము జయరాజు అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక జేవియర్ నగర్ లోని అమలోద్భవి మాత కథిడ్రల్ దేవాలయం 37వ ప్రతిష్ఠాపన,లూర్దుమాత మహోత్సవాలలోఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దివ్య బలి పూజ సమర్పించారు. ఈ కార్యక్రమానికి ప్యారిష్ ప్రీస్ట్ రెవ. ఫాదర్ ఇంజమాల మైఖెల్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఫాదర్ జయరాజు మాట్లాడుతూ ఆర్.సి.యం పీఠాధిపతి జయరావు పొలిమేరకు, విచ్చేసిన భక్తులకు, ఫాదర్‌లు, సిస్టర్‌లకు, మైఖేల్ ఫాదర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. ప్రపంచ మానవాళి పాప విముక్తి కోసం ప్రతి ఒక్కరూ మోకరిల్లి ప్రార్థన చేయాలని అన్నారు. దీనులు, పేదలు, అభాగ్యుల రక్షణకు క్రీస్తు యేసు శ్రమలకోర్చిన మహనీయుడు అని కొనియాడారు.ఎన్నో సుగుణాలు కలిగిన కన్య,అమలోద్భవి మాతగా పిలుచుకొనే మరియ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ లు జి.మోజెస్, ఎన్ విద్యాసాగర్, ఎం.రాజు తదితర అనేకమంది గురువులు పాల్గొన్నారు. అమలోభవి కథిడ్రల్ ప్రార్థనకు, తిరునాళ్లకు పెద్ద సంఖ్యలో క్రైస్తవులు హాజరయ్యారు. ఎమ్ ఎఫ్ జేవియర్ మాస్టర్ ఆధ్వర్యంలో కథిడ్రల్ గాయక బృందం గీతాలాపన చేశారు. అనంతరం ఫాదర్ మైఖల్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

# మత్స్య సంపద ఉత్పత్తికి ప్రోత్సాహకం

## - ఎంపీ పుట్టా మహేష్‌కు కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సమాధానం




**ఢిల్లీ/ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రతికూల వాతావ రణాన్ని తట్టుకునేలా మత్స్య సంపద ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ తెలిపారు. గత ఐదేళ్లలో మత్స్య ఆధారిత వ్యాపారంపై వేడిగాలుల ప్రభావం వల్ల మత్స్యసంపదకు నష్టం వాటిల్లితే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్ లో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా మంగళవారం సమాధానం ఇచ్చా రు. భారత ప్రభుత్వం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఆధ్వర్యంలోని మత్స్య పరిశోధనా సంస్థలు బంగాళాఖాతం,అరేబియా సముద్రంలో సముద్రపు వేడిగాలుల లక్షణాలను అధ్యయనం చేస్తాయని,సముద్రపు ఉష్ణ తరంగాల కారణంగా సముద్ర పర్యావరణ వ్యవస్థ, మత్స్య ఆధారిత వ్యాపారంలో జరుగుతున్న సంక్లిష్ట పరిస్థితులపై మరింత అధ్యయనం చేయాల్సి ఉందని కేంద్ర మంత్రి బదులిచ్చారు. గత ఐదేళ్లలో జిల్లాతో సహా ఆంధ్రప్రదేశ్‌లో వేడిగాలుల కారణంగా మత్స్య రంగంలో ఎటువంటి నష్టం జరగలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్య శాఖ నివేదించిందని కేంద్ర మంత్రి తెలిపారు. తీరప్రాంత మత్స్యకారుల గ్రామాలలో చేపలను ఆరబెట్టే యార్డులు, చేపల ప్రాసెసింగ్ కేంద్రాలు, చేపల మార్కెట్లు, ఫిషింగ్ జెట్టీలు, ఐస్ ప్లాంట్లు, కోల్డ్ స్టోరేజ్, ఎమర్జెన్సీ రెస్క్యూ సౌకర్యాల వంటి సాధారణ సౌకర్యాలతో సహా అవసరాల ఆధారిత సౌకర్యాలు. ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లు కొనసాగుతున్న పరిశోధనలు, సాంకేతికత అభివృ ద్ధి, సముద్ర ,అంతర్గత ఆక్వాకల్చర్‌లో భారత ప్రభుత్వం నిధులు సమకూర్చడం ద్వారా ఆక్వాకల్చర్‌ను మెరుగుపరచడానికి సహకరిస్తున్నాయని కేంద్ర మంత్రి బదులిచ్చారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బడేటి,ఎస్పీ శివ కిషోర్





## - శుభాకాంక్షలు తెలిపిన ఏఎస్పీ సూర్యచంద్రరావు, ఎస్‌బి సిఐలు ఆది ప్రసాద్,హబీబ్ భాషా

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఉన్న పాత్రికేయుల సంక్షేమానికి జర్నలిస్ట్ సంఘాలు కృషి చేయాలని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) నూతన సంవత్సర –( 2025 డైరీ ని ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఎమ్మెల్యే బడేటి చంటి కార్యాలయాల్లో మంగళవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ పాత్రికేయులకు చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని,ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే రీతిలో కమిటీ సభ్యులు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని అన్నారు. అలాగే అడిషనల్ ఎస్పీ నక్కా సూర్య చంద్ర రావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ ఆదిప్రసాద్,ఎండి హబీబ్ భాషాలు సంఘ నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు జబీర్ మాట్లాడుతూ నూతన కమిటీ ఏర్పడిన తర్వాత జిల్లాలో ఉన్న పాత్రికేయుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి తోటి జర్నలిస్టు మిత్రులకు ఆపదలో యూనియన్ అండగా ఉంటుందని భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.బాలశౌరి,కార్యదర్శి వైవి.హరీష్,జిల్లా కమిటీ నాయకులు కె.సోమశేఖర్, ఎస్ రుషి రావు,టి వెంకట్రావు,డి సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాస్,వీరఘట్టం జయరాం,దండే దొరబాబు, సభ్యులు సజ్జి మ్యాచెస్, చదలవాడ ప్రతాప్, మల్లి కార్జునరావు, సతీష్, సన్ని పాల్గొన్నారు.

# విద్యా శాఖలో 117 జీవో రద్దు



**పెదవేగి,మేజర్ న్యూస్ :** రానున్న విద్యా సంవత్సరంలో అనేక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందని పెదవేగి మండలం ఎంఈఓలు ఎస్ నరసింహమూర్తి, వి అరుణ్ కుమార్‌లు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెదవేగి మండలంలో ఉన్న ఆరు స్కూల్ కాంప్లెక్స్ లను నాలుగు కాంప్లెక్సుగా మార్పు చేయడం జరిగిందని అన్నారు. అలాగే 117 జీవో ద్వారా ప్రాథమిక పాఠశాలలో ఉన్న మూడు, నాలుగు, ఐదు తరగతుల వారిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్చడం జరిగిందని, ప్రస్తుతం ఆ జీవోను రద్దు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్ వి సురేష్ కుమార్, పివి రమణ, మల్లేశ్వరి, కిరణ్మయి, సిహెచ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్‌ని గెలిపించాలి



**చింతలపూడి,మేజర్ న్యూస్:** ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరంని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ కోరారు. వారి కార్యాలయంలో గ్రాడ్యుయేట్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పట్టణంలోని కళాశాలలో ఉపాధ్యాయులు, గ్రాడ్యుట్స్‌నీ కలిసి మొదటి ప్రాధాన్యత ఓటుతో పేరాబత్తుల రాజశేఖర్‌నీ గెలిపించాలని ప్రచారం నిర్వహించిన జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పల్లె మున్న,పర్వతనేని సునీల్,సూర్య స్థానిక టిడిపి నాయకులు చింతా విష్ణు,నత్త రవి,మద్ద పండు,దొడ్డిగర్ల ప్రభాకర్,పాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధలతో దంపతుల బలవన్మరణం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** జీవితంలో కష్టసుఖాలతో పాటు మృత్యువుతో కూడా పాలుపంచుకొని బలవన్మరణానికి గురైన సంఘటన తాడేపల్లిగూడెం శివారు ప్రాంతంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఉంగుటూరు వద్ద ఏలూరు నుండి తాడేపల్లిగూడెం వైపు ట్రాక్ పై భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. తాడేపల్లిగూడెం రైల్వే పోలీస్ లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి తాడేపల్లిగూడెం మండలం తాళ్లముదురుపాడు కి చెందిన తాడి వెంకటరెడ్డి (62) ఆయన భార్య తాడి విమలాదేవి( 52) నిన్న రాత్రి బైక్ పై ఉంగుటూరు వచ్చారు. బైక్ ని జాతీయ రహదారి పక్కన ఉంచారు. ట్రాక్ పైకి వెళ్లారు. రైలు కింద తలపెట్టారు. రైలు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలు మాంసం ముద్దలా మారిపోయాయి. సంఘటన స్థలంలో లభ్యమైన సెల్‌ఫోన్ ఆధారంగా వారి వివరాలు కుటుంబ సభ్యులకు పోలీసులు తెలియజేశారు.ఆర్థిక ఇబ్బందులు వల్ల ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.